# సునీతమ్మ నా బిడ్డ.. ఆశీర్వదించండి

- ఆలేరు అభివృద్ధి కోసం మరోసారి గెలిపించండి
- యాదగిరిగుట్టను వైకుంఠంలా తీర్చిదిద్దాం
- నియోజకవర్గంలో 29చెక్‌డ్యామ్‌లు కట్టించారు
- నాడు 27వేల ఎకరాలు సాగైతే.. నేడు 2.16 లక్షలకు పెరిగింది
- నాలుగైదు నెలల్లో బస్వాపూర్‌ను నింపుతాం
- అశ్వరావుపల్లి కాల్వ పనులు ఇప్పటికే 80శాతం పూర్తి
- బూడిద భిక్షమయ్యకు బంగారు భవిష్యత్ ఉంది
- ఆలేరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్‌ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : 'గొంగిడి సునీతమ్మ 2001 నుంచి నా వెంట నడిచింది. గులాబీ జెండాను మోసింది. జడ్పీటీసీగా గెలిచింది. రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యింది. సునీత నాకు సొంత బిడ్డ. ఆమె ఏదీ అడిగినా నేను కాదనలేదు. ఆమె అడిగిన డిమాండ్లన్నీ నెరవేరుస్తా. మీ ఎమ్మెల్యేను మూడోసారి గెలిపించండి. ఆలేరు అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి.' అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

**నాడు కరువు.. నేడు సస్యశ్యామలం**

ఆలేరులో నాడు రైతులు బోర్లు వేసి నీళ్ల పడక, పడినా కరెంట్ లేక ఎన్నో గోసలు పడ్డారని సీఎం గుర్తు చేశారు. పశువులకు గడ్డి కూడా దొరికేదికాదన్నారు. పటాకులు పేలినట్లు మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవని గుర్తు చేశారు. అలాంటి ఆలేరు ఇప్పుడు సస్యశ్యామలమైందన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆలేరు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని తెలిపారు. సునీతమ్మ 29 చెక్‌డ్యామ్‌లను కట్టించిందని చెప్పారు. వీటితో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. లక్ష్మీనరసింహా స్వామి ఆశీస్సులతో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో గుట్టను పట్టించుకున్న నాథుడేలేరన్నారు. ఒకప్పుడు ఆలేరు భూములకు విలువ ఉండేది కాదని, ఇప్పుడు నియోజకవర్గానికి పెద్దపెద్ద షావుకార్లు వచ్చి భూములు కొన్నారని వివరించారు. ఉమ్మడి పాలనలో ఆలేరు నుంచి రైళ్లలో హైదరాబాద్‌కు ఉపాధి కోసం వెళ్లేవారని, ఇప్పుడు ఇక్కడే వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఆలోచనలతో ఓటు వేయాలని సూచించారు. 24 గంటల కరెంట్ కావాలంటే సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

**నాలుగైదు నెలల్లో బస్వాపూర్‌ను నింపుతాం..**

'మల్లన్నసాగర్ ఆలేరు నెత్తిమీదనే ఉంది. బస్వాపూర్ రిజర్వాయర్, గంధమల్ల నిండుగా ఉంటాయి. నాలుగైదు నెలల్లో బస్వాపూర్‌ను నింపుతాం. బస్వాపూర్ రిజర్వాయర్ నీటితో త్వరలోనే ఆలేరు సస్యశ్యామలం కాబోతున్నది. గంధమల్ల ఎండాకాలంలోనూ మత్తళ్లు తొక్కుతున్నయి. అశ్వరావుపల్లి కాల్వ పనులు ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయి. రైతులకు నీటిని అందించేందుకు మరో 20 నుంచి 30 చెక్ డ్యామ్‌లు కట్టించాల్సిన అవసరం ఉందన్నారు. నాడు నియోజకవర్గంలో 27వేల ఎకరాల్లో సాగు జరిగితే.. నేడు 2.16 లక్షల ఎకరాల్లో సాగులోకి వచ్చాయి. దీనికి సునీతమ్మే కారణం' అని చెప్పారు.

**భిక్షమయ్యగౌడ్‌కు బంగారు భవిష్యత్..**

మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌కు బంగారు రాజకీయ భవిష్యత్ ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. ఇద్దరు కలిసి ఆలేరు అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, సీహెచ్ దినేశ్, బొంతు రామ్మోహన్, పిచ్చిరెడ్డి, తుంగబాలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన రామచంద్రారెడ్డి**

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి తన అనుచరుడు సతీశ్‌భట్‌తో కలిసి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బూడిద భిక్షమయ్యగౌడ్ ప్రధాన అనుచరులు తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, యాదగిరిగుట్ట గౌడ సంఘం అధ్యక్షుడు కోల వెంకటేశ్‌గౌడ్ బీఆర్‌ఎస్‌లో చేరారు.

## మా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా మీ రుణం తీర్చుకోలేం : ప్రభుత్వ విప్

ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేంర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎడారిగా ఉన్న ఆలేరును సస్యశ్యామలం చేశారు. 24 గంటల కరెంటు ఇచ్చి దేవుడయ్యారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రపంచమే గుర్తించేలా పునర్నిర్మించారు. ఏమిచ్చి మీ రుణం తీసుకోవాలి సార్.. మా చర్మం వలిచి మీకు చెప్పులు కుట్టించినా రుణం తీర్చుకోలేం సార్' అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. మీ దయతో ఆలేరును ఎంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. నవాబ్‌పేట రిజర్వాయర్, కొండపోచమ్మ సాగర్ ప్రధాన కాల్వలతో నియోజకవర్గానికి సాగుజలాలు వచ్చాయని తెలిపారు. 2014 కంటే ముందు నియోజకవర్గంలో కేవలం 25 వేల ఎకరాల మాత్రమే సాగయ్యేదని, రాష్ట్రం ఏర్పాటు తర్వాత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో 2.16లక్షల ఎకరాల విస్తీర్ణం సాగులోకి వచ్చిందన్నారు. వలస వెళ్లిన రైతులు తిరిగి గ్రామాలకు వచ్చి సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. 39 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చేసుకున్నామన్నారు. నియోజకవర్గంలోని శామీర్‌పేట, పెద్దకందుకూరు, చొల్లేరు, బిక్కేరు వాగులపై 29 చెక్ డ్యామ్‌లు నిర్మించామన్నారు. యాదగిరిగుట్టలో వైద్య కళాశాల ఏర్పాటుకు అనుమతిచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. రాజాపేట మండలం రఘునాథపురం, తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామాలను నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరారు. తుర్కపల్లి, ఆత్మకూరు(ఎం)లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో 12 వేల మంది దళితులకు దళితబంధు మంజూరు చేశామని, ఇంకా 13,560 మందికి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సభకు తరలిన గులాబీ శ్రేణులు

ఆలేరులో ఆదివారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు, రైతులు, యువకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ప్రతి గ్రామం నుంచి కార్లు, డీసీఎంలు, వ్యాన్లలో ఉత్సాహంగా వెళ్లారు.



ఆత్మకూరు(ఎం) నుంచి సీఎం కేసీఆర్ సభకు తరలివెళ్తున్న మహిళలు



తుర్కపల్లి : ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



ఆలేరు రూరల్ : కొలనుపాక నుంచి బయల్దేరుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



రాజాపేట నుంచి సభకు తరలివెళ్తున్న గులాబీ శ్రేణులు



రాజాపేట : బొందుగులలో ప్రచారం చేస్తున్న ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు, పార్టీ శ్రేణులు

## బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటికి కరపత్రాలు

రాజాపేట, అక్టోబర్ 29 : ఆలేరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి,ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం మండలంలోని బొందుగులలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు, ఎంపీపీ బాలమణి, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఇప్ప సిద్ధులు, అబీద్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : బీఆర్‌ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పల్లెర్ల సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, ఆత్మకూరు(ఎం) ఇన్‌చార్జి బెజ్జంకి భిక్షం, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, మహిళా విభాగం మండల అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, లక్ష్మి, ప్రభాకర్, నరేందర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోరుతూ.. ఆదివారం మండలంలోని వీరారెడ్డిపల్లి, నాగాయపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను వివరిస్తూ ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థించారు. సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ రాజయ్య, కరుణాకర్, మనోహర్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**INDUSIND BANK**
**COMMERCIAL VEHICLE FOR SALE**
ASHOK LEYLAND AL3718 IL
260 WB BS4-2019 TS29T9929
Cell No: 9384869265
D.No: 797,1st Floor Bharath Reddy complex, Opp : Old MRO Office, Main Road, Kodad, Suryapet Dt -508206

**WANTED**
★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

**WANTED**
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**FOR LEASE**
★For Lease in More Super Market Complex, Hyderabad Road, Nalgonda, 4000 Sft. in 2nd Floor & 550 Sft. in First Floor. Front & Back side Lift available, Cellar Parking Front & Back Rds. avbl. 9848432286.
NT-1315

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |